క్లుప్తంగా

ఘనంగా విరించి 2కే-24



కిరీటాలు దక్కించుకున్న విద్యార్థినులు

తిరుపతి సిటీ : పద్మావతి మహిళా వర్సిటీలో బుధవారం ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో విరించి 2కే-24ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వీవీ మహల్ రోడ్డులోని ఆకృతి ఫ్యామిలీ స్టోర్ స్పాన్సర్‌తో 2కే24 టాలెంట్ ర్యాంప్ చేపట్టారు. ఇందులో జెనిస్, రోచన ప్రియ, మహాలక్ష్మి వరుసగా మిస్ విరించి, మిస్ స్టైల్, మిస్ ఎలిగేంట్‌గా ఎంపికై కిరీటాలను దక్కించుకున్నారు. వారిని వీసీ భారతి, ఎంసీవీ ప్రసాద్ అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ రజినీ, ప్రొఫెసర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న చీర్ల కిరణ్, యూనియన్ సభ్యులు

తిరుపతి(అలిపిరి): ఎండల తీవ్రత కారణంగా భక్తులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజల దాహార్తిని తీర్చడానికి బుధవారం తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనం ఎదుట టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు వెయ్యి మందికి మజ్జిగ పంపిణీ చేశారు. టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు డైరెక్టర్లు శివకుమార్, హేమలత, టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సునీల్ కుమార్, శ్రీహరి, రేఖ, వంకీపురం పవన్, మణికంఠ, జల్లా శివ ప్రసాద్, ధరణి కుమార్, అశోక్ కుమార్, విశ్వనాథం, గోపీకుమార్‌రెడ్డి, రవి కుమార్, తేజేశ్వర్‌రెడ్డి, ఈశ్వర్ నాయక్, సింగారబాబు, మస్తాన్ రావు, నాగరాజు పాల్గొన్నారు.

పనివేళలను కుదించాలి

తిరుపతి ఎడ్యుకేషన్ : ఒంటి పూట బడుల పని వేళలను కుదించాలని ఆపస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బాలాజీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 37 నుంచి 43 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఉదయం 7.30 నుంచి 11.30 గంటల వరకు పనివేళలను కుదించాలని కోరారు. పాఠశాలల్లో విద్యార్థులకు వాటర్‌తో పాటు మజ్జిగను అందజేయాలని, వార్షిక పరీక్షల సమయాన్ని ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటలలోపు ముగించేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

ఆదాయంలో నంబర్ వన్

తిరుపతి రూరల్ : ఆదాయపు పన్ను వసూళ్లలో తిరుపతి కమిషనరేట్ ఆంధ్రప్రదేశ్‌లోనే మొదటి స్థానంలో నిలిచిందని ఆ శాఖ తిరుపతి కమిషనరేట్ ప్రిన్సిపల్ కమిషనర్ దుర్గేష్‌సామ్రాట్ తెలిపారు. ఆయన బుధవారం తిరుపతి కమిషనరేట్ కార్యాలయం వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తిరుపతి కమిషనరేట్ పరిధిలో గతేడాది రూ.960 కోట్ల పన్నులు మాత్రమే వసూలైనట్లు తెలిపారు. ఈ ఏడాది మార్చి నెలఖారు వరకు రూ.1,360 కోట్లను వసూలు చేశామన్నారు. గతేడాదితో పోలిస్తే 42 శాతం వృద్ధి చెందినట్లు పేర్కొన్నారు.



దామలచెరువులో ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం జగన్



తనపల్లె క్రాస్‌లో బస్సులో నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

గుండెలనిండా అభిమానం

మేమంతా సిద్ధం కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. తమ అభిమాన నాయకుడు వస్తుండడంతో పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సీఎం కాన్వాయ్ పూతలపట్టు నుంచి పాకాల మండలంలోకి ప్రవేశించిన తర్వాత గాదంకి, పనపాకం, కొంగరవారిపల్లి, ముంగళిపట్టు, ఐతేపల్లి, చంద్రగిరి, సీమల్లవరం, వేదాంతపురం సర్కిల్ మీదుగా తిరుచానూరు చేరుకుంది. తనపల్లి, తిరుచానూరు వరకు పెద్ద సంఖ్యలో జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ రోడ్డు పైకి చేరుకున్నారు. సీఎం తన కాన్వాయ్‌ను ఆపి ప్రజలకు అభివాదం చేశారు. దారి పొడవునా పార్టీ శ్రేణులు బాణసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు.

– తిరుపతి రూరల్/చంద్రగిరి/పాకాల



తిరుచానూరు సమీపంలో ముఖ్యమంత్రి రాక కోసం ఎదురు చూస్తున్న మహిళలు



పుదిపట్లబైలులో తమ అభిమాన నేతకు స్వాగతం పలుకుతున్న మహిళలు



బస్సు యాత్రకు తరలివచ్చిన అభిమానులు



తిరుచానూరు సమీపంలో బస్సుయాత్రలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు



ప్రజలకు అన్నదానం చేస్తున్న వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మోహిత్‌రెడ్డి



ముఖ్యమంత్రి రాకకోసం ఎదురు చూస్తున్న ప్రజలు

వేడుకగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



స్వామి వారి ఆలయానికి పరదాలు, కురాళాలు విరాళంగా అందజేస్తున్న మణి

తిరుపతి కల్చరల్: కోదండరామస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి 13వ తేదీ వరకు జరగనున్నాయి. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా బుధవారం ఉదయం తోమాల సేవ, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం 6.30 నుంచి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. అనంతరం భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించారు.

పరదాలు వితరణ

కోదండరామాలయానికి బుధవారం హైదరాబాద్‌కు చెందిన ప్రసన్నరెడ్డి, తిరుపతికి చెందిన మణి పరదాలు, కురాళాలు, కర్టన్లు వితరణ చేశారు.



సుగంధ ద్రవ్యాలను తీసుకొస్తున్న అధికారులు, అర్చకులు

నేడు అంకురార్పణ

కోదండరాముని బ్రహ్మోత్సవాలకు గురువారం రాత్రి 7 నుంచి 8.30 గంటల మధ్య అంకురార్పణ చేపట్టనున్నారు. ఈ సందర్భంగా సేనాధిపతి ఉత్సవం, మేదిని పూజ, మృత్సంగ్రహణం, వంటగి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

మహిళావర్సిటీలో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్

తిరుపతి సిటీ: రాష్ట్ర ఉన్నత విద్యామండలి, పద్మావతి మహిళా వర్సిటీ, యోగివేమన వర్సిటీ సంయుక్తంగా బుధవారం మహిళా వర్సిటీ వేదికగా ట్రాన్స్‌ఫార్మింగ్ కన్వెన్షనల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్ ఇన్‌టూ మార్కెట్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్స్ అనే అంశంపై స్టేట్ లెవెల్ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మహిళా వర్సిటీ వీసీ భారతి మాట్లాడుతూ నూతన విద్యావిధానం-2020 ప్రకారం ఉన్నత విద్యా మండలి మార్గదర్శకాల మేరకు పీజీ విద్యార్థులు ఉపాధి పొందడమే లక్ష్యంగా నైపుణ్య ఆధారిత సిలబస్ రూపొందించాలని సూచించారు. నూతన సిలబస్ స్టూడెంట్, టెక్నాలజీ, స్కిల్ ఓరియంటెడ్‌గా ఉండేలా జాగ్రతలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని వర్సిటీల్లో పనిచేస్తున్న నిష్ణాతుల సలహాలతో సుమారు 15 సబ్జెక్టలలో సిలబస్ మార్పు చేయాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో వర్సిటీ రిజిస్ట్రార్ రజిని, యోగి వేమన వర్సిటీ డీన్ జి.దాము, కన్వీనర్ టీజీ ఆముదవల్లి, విక్రమ సింహపురి వర్సిటీ రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి, ప్రొఫెసర్లు మమత, అరుణ పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా పెద్దగంగమ్మ ఆలయ మహాకుంభాభిషేకం



పూజలు చేస్తున్న టీటీడీ చైర్మన్ భూమన, మేయర్ డాక్టర్ శిరీష

తిరుపతి కల్చరల్: ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నిర్మించిన తాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయ పునః ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవాన్ని రెండవ రోజు బుధవారం శాస్త్రోక్తంగా చేపట్టారు. ఇందులో భాగంగా ఉదయం యాగశాలలో ప్రత్యేక హోమం చేశారు. అమ్మవారి మూలవిరాట్‌కు పంచగవ్య అధివాసం, బింబశుద్ధి, ప్రసాద సంస్కారాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. సాయంత్రం ధాన్యాధివా సం, పుష్పాధివాసం, శయ్యాధివా సం పూర్తి చేశారు. క్రతువులను వేద పండితులు పరిపూర్తి చేశారు. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ఆలయం వద్దకు చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం హోమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, ఆలయ చైర్మన్ బాబుయాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, ఈవో కె.మమత పాల్గొన్నారు.

నేడు మహా కుంభాభిషేకం

తిరుపతి గ్రామదేవతగా పూజలందుకుంటున్న తాళ్ల పాక పెద్ద గంగమ్మ ఆలయ మహాకుంభాభిషేకాన్ని గురువారం వేడుకగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం 6.24 గంటలకు గర్తన్యాస, శిలన్యాస, రత్నన్యాస, ధాతున్యాసాలు నిర్వహిస్తారు. అనంతరం 8.20 నుంచి 9.10 గంటల మధ్య తాళ్లపాక పెద్ద గంగమ్మ యంత్ర, విగ్రహం, శిఖర కలశ ప్రతిష్ట చేపడతారు. ఉదయం 11.44 గంటలకు అభిజిత్‌ల లగ్నంలో అమ్మవారి ఆలయ మహా కుంభాభిషేక మహోత్సవం జరుగనుంది. మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారికి సర్వాలంకరణ చేపట్టి ప్రథమ దర్శనం, నక్షత్ర హారతి సమర్పిస్తారు.

నేటితో కొత్త జిల్లాకు రెండేళ్లు

ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 2022 ఏప్రిల్ 4న జిల్లాల పునర్వ్యవస్థీకరణకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఆధ్యాత్మిక రాజధానిగా పిలవబడుతున్న తిరుపతి నగరాన్ని జిల్లా కేంద్రంగా 34 మండలాలు, 7 నియోజకవరాలతో కొత్త జిల్లాను ఏర్పాటు చేసింది. టీటీడీకి చెందిన పద్మావతి అతిథి గృహాన్ని కలెక్టరేట్‌కు కేటాయించింది. ఒకే చోట 40కి పైగా విభాగాలను అందుబాటులోకి తీసుకువచ్చింది.

– తిరుపతి అర్బన్

- పద్మావతి అతిథి గృహం వేదికగా కలెక్టరేట్
- ఒకే చోట 40 విభాగాలు
- ప్రజలకు ఎంతో సాకర్యం
- పరిపాలన పరుగు...
- మొదటి కలెక్టర్‌గా వెంకటరమణారెడ్డి
- 2022 ఏప్రిల్ 4న తిరుపతి జిల్లా ఏర్పాటు

కొత్త జిల్లా ఏర్పడిన తర్వాత మొదటి కలెక్టర్‌గా కె.వెంకటరమణారెడ్డి బాధ్యతలు చేపట్టారు. అనేక సంస్కరణలు చేపట్టి జిల్లాను అభివృద్ధిబాటలో నడిపించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువచేశారు. పారిశ్రామిక, ఇరిగేషన్, రోడ్డులు తదితర పనుల్లో తిరుపతి జిల్లాను ముందువరుసలో నిలిపారు. రెండో కలెక్టర్‌గా జీ.లక్ష్మీశ 2024 జనవరి 31న బాధ్యతలు స్వీకరించారు. అర్హు



తిరుపతి కలెక్టరేట్ కార్యాలయం

లైన అందరికి ప్రభుత్వ పథకాలు అందించేలా చర్యలు చేపట్టడంతోపాటు స్పందన కార్యక్రమాన్ని ఓ క్రమపద్ధతిలో నిర్వహిస్తూ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. తాజాగా ఒకటి రెండు రోజుల్లో జిల్లాకు మూడో కలెక్టర్ రానున్నారు.

రెండేళ్లలో సాధించిన ప్రగతి

జిల్లా ఏర్పడిన తర్వాత అభివృద్ధి పరుగులు పెడుతోంది. జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణం చురుగ్గా సాగుతోంది. తిరుపతి ఎయిర్‌పోర్ట్ విస్తరణ పనులు చేపట్టారు. రైల్వే మార్గాలు, చేపల వ్యాపార విస్తరణ, పులికాట్ సరస్సు అభివృద్ధి, ఏపీఐఐసీ భూములు అందుబాటులో ఉంచడం, 15 పెద్ద పరిశ్రమల స్థాపన, రూ.5,500 కోట్లతో 1900 మధ్య తరహా, చిన్న పరిశ్రమల ప్రారంభం. తద్వారా 20 వేల మందికి ఉద్యోగావకాశాల కల్పన. 50 ఎకరాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ పనులు. ఏర్పేడు మండలం కోబాక వద్ద 50 ఎకరాల భూముల కేటాయింపు, స్కిల్ కళాశాల కోసం చంద్రగిరి నియోజకవర్గం నాగపట్ల వద్ద 9.8 ఎకరాల భూముల కేటాయింపు, ఒక్కో నియోజకవర్గానికి ఒక స్కిల్ హబ్ ఏర్పాటు చేయడం.

పేదలకు మంజూరు చేసిన ఇళ్లు	: 77,606
కొత్తగా నిర్మించిన సచివాలయ భవనాలు	: 48
నిర్మాణం చేసిన ఆర్బీకేలు	: 40
వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు	: 29
నాడు–నేడు కింద అభివృద్ధిచేసిన స్కూళ్లు	: 1,070
స్పందనలో పరిష్కరించిన అర్జీలు (వేలల్లో)	: 20

మాపై కక్ష ఎందుకు బాబు

అసలే ఎండాకాలం. భానుడు భగభగమంటున్నాడు. ఉదయం పది గంటలకే ఇంటి నుంచి బయటికి రాలేని పరిస్థితి. ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్ దాటుతోంది. ఇంటికే వచ్చి పింఛను అందజేస్తున్న వలంటీర్లను చంద్రబాబునాయుడు తన అనుయాయుల ద్వారా కోర్టు, ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించి అడ్డుకోవడంతో వృద్ధులు, వికలాంగులు సచివాలయాలకు రావాల్సి వచ్చింది. ఎండలకు తమకు ఈ తిప్పలు ఎందుకురా దేవుడా అంటూ.. దీనికి కారణమైన చంద్రబాబు నాయుడుకు శాపనార్థాలు పెడుతున్నారు. తమ పాలిట శనిలా దాపురించాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మా లాంటి వృద్ధులను క్షోభ పెట్టడం తగదని, తప్పకుండా కర్మ సిద్ధాంతాన్ని ఆయన అనుభవించక తప్పదని పేర్కొన్నారు. చంద్రబాబుకు ఓటేస్తే తిరిగి మాకు ఇదే గతి పడుతుందని చెప్పకనే చెప్పాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటికి వచ్చి పింఛన్లు ఇచ్చే తమ బిడ్డ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి ఓటు వేస్తామని పేర్కొన్నారు.

– తిరుపతి తుడా/తిరుపతి కల్చరల్



పింఛను కోసం వేచి ఉన్న లబ్ధిదారులు

పేదల ఆదరణను ఓర్వలేని చంద్రబాబు



నిరుపేదల ఆదరణను చూసి ఓర్వలేని మనస్తత్వం కలిగిన వాడు చంద్రబాబు. జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో మంచి మనసుతో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ప్రతి నెలా ఒకటో తేదీన నిద్రలేపి రూ.3 వేల పింఛను అందజేసి ఆదుకుంటున్నాడు. దీన్ని చూసి ఓర్వలేని చంద్రబాబు, ఆయన మనుసులు కుట్రలతో పింఛన్లను అడ్డుకుని పేదల కడుపు కొట్టడం మంచికాదు. పేదల బతుకులతో ఆడుకుంటే మట్టి కొట్టుకపోతారు. – **చిన్నక్క, తిరుపతి**

ముసలోళ్లపై కక్ష మంచిదికాదు



పింఛను డబ్బులు మాకు నెలంతా ఆదరువుగా ఉంటున్నాయి. ప్రతినెలా తలుపుతట్టి డబ్బులు ఇచ్చి మా బతుకుల్లో ఆనందాన్ని పంచుతున్న నాయకుడు జగన్. పండుటాల జీవితాలకు పెంచిన పింఛను నమ్మకాన్ని కలిగించింది. ఇచ్చిన మాట ప్రకారం ఇంటి వద్దే నగదు అందజేస్తున్నాడు. ఎన్నికల కమిషన్ ద్వారా పింఛనును ఇంటి వద్ద ఇవ్వకుండా అడ్డుకోవడం దారుణం. చంద్రబాబునాయుడు ఏనాడూ మంచి చేయలేదు. – **పి.వెంకటస్వామి, తిరుపతి**

పింఛను కోసం ఇంత కష్టం ఎప్పుడూ పడలేదు



కరోనా రోజుల్లో కూడా వలంటీర్లు ఇంటికి వచ్చి పింఛను ఇచ్చి ఆదుకున్నారు. ప్రతినెలా వచ్చే రూ.3 వేల పింఛను నాకు ఎంతో ఆదరువుగా ఉంటోంది. టీడీపీ నాయకులు రాజకీయాలు చేసి అడ్డుకోవడం దుర్మార్గం. దీన్ని బట్టి చూస్తే పేదలంటే వారికి ఎంత చిన్న చూపో తెలుస్తుంది. జగనన్న పింఛన్లను ఇంటి వద్దే ఇచ్చి పేదలను ఆదుకోవడం చూసి సహించక అడ్డుకున్న వారిని భగవంతుడు కూడా క్షమించడు.

– **కె.కవిత, ఎర్రమిట్ట**

నాటి చీకటి రోజులు మళ్లీ గుర్తొచ్చాయి..

చంద్రబాబు పాలనలోని పాత రోజులను మళ్లీ గుర్తు చేశారు. గతంలో పింఛన్ కోసం నాలుగైదు రోజులు తిరిగేవాళ్లం. జగన్ బాబు పాలనలో మాకు ఒకటో తేదీ ఉదయం ఐదు గంటలకల్లా తలుపుతట్టి వలంటీర్ల ద్వారా పింఛను ఇచ్చారు. ఎన్నికల పేరుతో వలంటీర్లను దూరం చేయడం దుర్మార్గం. సంక్షేమ పథకాలన్నీ వలంటీర్ల ద్వారా మాకు ఇంటికి చేర్చారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా చేయడం మంచిది కాదు.

– **గుర్రమ్మ, చెన్నారెడ్డి కాలనీ, తిరుపతి**



క్లుప్తంగా

జగనన్నను మళ్లీ సీఎంను చేసుకుందాం



సీఎం వైఎస్ జగన్‌తో ముంగళిపట్టు సర్పంచ్ భారతి నాయుడు

చంద్రగిరి: రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని ముంగళిపట్టు సర్పంచ్ భారతి నాయుడు పిలుపునిచ్చారు. మేమంతా సిద్ధం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె పాకాల మండలంలోని సీఎం వైఎస్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఎంను కలిశారు. ఎన్నికల్లో కమ్మ సామాజికవర్గం ప్రజలు వైఎస్సార్‌సీపీని గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు సీఎంతో తెలిపారు. వైఎస్సార్‌సీపీలో రెడ్లకు మాత్రమే పదవులు ఇస్తున్నారన్న అపోహలను పారదోలి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కమ్మ సామాజికవర్గాన్ని అన్ని రంగాల్లోనూ ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. యువనేత, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని బహుమతిగా ఇస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆమె సీఎం వైఎస్ జగన్ వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో

రామచంద్రాపురం: మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను బుధవారం చంద్రగిరి రిటర్నింగ్ అధికారి, తిరుపతి ఆర్డీవో నిషాంత్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో ర్యాంపు, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ఫర్నీచర్ తప్పనిసరిగా ఉండేలా బీఎల్వోలు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు జరిగేలా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఉషారాణి, సూపర్‌వైజర్లు, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

ఆదాయంలో నంబర్ వన్

తిరుపతి రూరల్ : ఆదాయపు పన్ను వసూళ్లలో తిరుపతి కమిషనరేట్ ఆంధ్రప్రదేశ్‌లోనే మొదటి స్థానంలో నిలిచిందని ఆ శాఖ తిరుపతి కమిషనరేట్ ప్రిన్సిపల్ కమిషనర్ దుర్గేష్‌సామ్రాట్ తెలిపారు. ఆయన బుధవారం తిరుపతి కమిషనరేట్ కార్యాలయం వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తిరుపతి కమిషనరేట్ పరిధిలో గతేడాది రూ.960 కోట్ల పన్నులు మాత్రమే వసూలైనట్టు తెలిపారు. ఈ ఏడాది మార్చి నెలఖారు వరకు రూ.1,360 కోట్లను వసూలు చేశామన్నారు. గతేడాదితో పోలిస్తే 42 శాతం వృద్ధి చెందినట్లు పేర్కొన్నారు.

ఘనంగా విరించి 2కే-24

తిరుపతి సిటీ : పద్మావతి మహిళా వర్సిటీలో బుధవారం ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో విరించి 2కే-24ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వీవీ మహల్ రోడ్డులోని ఆకృతి ఫ్యామిలీ స్టోర్ స్పాన్సర్‌తో 2కే24 టాలెంట్ ర్యాంప్ చేపట్టారు. ఇందులో జెనిస్, రోచనప్రియ, మహాలక్ష్మి వరుసగా మిస్ విరించి, మిస్ స్మైల్, మిస్ ఎలిగేంట్‌గా ఎంపికై కిరీటాలను దక్కించుకున్నారు. వారిని వీసీ భారతి, ఎంసీవీ ప్రసాద్ అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ రజినీ, ప్రొఫెసర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా పెద్దగంగమ్మ ఆలయ మహాకుంభాభిషేకం



పూజలు చేస్తున్న టీటీడీ చైర్మన్ భూమన, మేయర్ డాక్టర్ శిరీష

తిరుపతి కల్చరల్: ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నిర్మించిన తాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయ పునఃప్రతిష్ట మహాకుంభాభిషేక మహోత్సవాన్ని రెండవ రోజు బుధవారం శాస్త్రోక్తంగా చేపట్టారు. ఇందులో భాగంగా ఉదయం యాగశాలలో ప్రత్యేక హోమం చేశా రు. అమ్మవారి మూలవిరాట్‌కు పంచగవ్య ఆధివాసం, బింబశుద్ధి, ప్రసా ద సంస్కారాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. సాయంత్రం ధాన్యాధివా సం, పుష్పాధి వాసం, శయ్యాధివా సం పూర్తి చేశారు. క్రతువులను వేద పండితులు పరిపూర్తి చేశారు. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ఆలయం వద్దకు చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం హోమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, ఆలయ చైర్మన్ బాబుయాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, ఈవో కె.మమత పాల్గొన్నారు.

నేడు మహా కుంభాభిషేకం

తిరుపతి గ్రామదేవతగా పూజలందుకుంటున్న తాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయ మహాకుంభాభిషేకాన్ని గురువారం వేడుకగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం 6.24 గంటలకు గర్తన్యాస, శిలన్యాస, రత్నన్యాస, ధాతున్యాసాలు నిర్వహిస్తారు. అనంతరం 8.20 నుంచి 9.10 గంటల మధ్య తాళ్లపాక పెద్ద గంగమ్మ యంత్ర, విగ్రహం, శిఖర కలశ ప్రతిష్ట చేపడతారు. ఉదయం 11.44 గంటలకు అభిజిత్‌ లగ్నంలో అమ్మవారి ఆలయ మహా కుంభాభిషేక మహోత్సవం జరుగనుంది. మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారికి సర్వాలంకరణ చేపట్టి ప్రథమ దర్శనం, నక్షత్ర హారతి సమర్పిస్తారు.



దామలచెరువులో ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం జగన్



తనపల్లె క్రాస్‌లో బస్సులో నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి



తిరుచానూరు సమీపంలో ముఖ్యమంత్రి రాక కోసం ఎదురు చూస్తున్న మహిళలు

గుండెలనిండా అభిమానం

మేమంతా సిద్ధం కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. తమ అభిమాన నాయకుడు వస్తుండడంతో పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సీఎం కాన్వాయ్ పూతలపట్టు నుంచి పాకాల మండలంలోకి ప్రవేశించిన తర్వాత గాదంకి, పనపాకం, కొంగరవారిపల్లి, ముంగళిపట్టు, ఐతేపల్లి, చంద్రగిరి, సీమల్లవరం, వేదాంతపురం సర్కిల్ మీదుగా తిరుచానూరు చేరుకుంది. తనపల్లి, తిరుచానూరు వరకు పెద్ద సంఖ్యలో జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ రోడ్డు పైకి చేరుకున్నారు. సీఎం తన కాన్వాయ్‌ను ఆపి ప్రజలకు అభివాదం చేశారు. దారి పొడవునా పార్టీ శ్రేణులు బాణసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు.

– తిరుపతి రూరల్/చంద్రగిరి/పాకాల



పుదిపట్లబైలులో తమ అభిమాన నేతకు స్వాగతం పలుకుతున్న మహిళలు



బస్సు యాత్రకు తరలివచ్చిన అభిమానులు



తిరుచానూరు సమీపంలో బస్సుయాత్రలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు



ప్రజలకు అన్నదానం చేస్తున్న వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మోహిత్‌రెడ్డి



ముఖ్యమంత్రి రాకకోసం ఎదురు చూస్తున్న ప్రజలు

పనివేళలను కుదించాలి

తిరుపతి ఎడ్యుకేషన్ : ఒంటి పూట బడుల పనివేళలను కుదించాలని ఆపస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బాలాజీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 37 నుంచి 43 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఉదయం 7.30 నుంచి 11.30 గంటల వరకు పనివేళలను కుదించాలని కోరారు. పాఠశాలల్లో విద్యార్థులకు వాటర్‌తో పాటు మజ్జిగను అందజేయాలని, వార్షిక పరీక్షల సమయాన్ని ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటలలోపు ముగించేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

చలివేంద్రం ప్రారంభం

తిరుపతి(అలిపిరి): ఎండల తీవ్రత కారణంగా భక్తులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజల దాహార్తిని తీర్చడానికి బుధవారం తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనం ఎదుట టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు వెయ్యి మందికి మజ్జిగ పంపిణీ చేశారు. టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు డైరెక్టర్లు శివకుమార్, హేమలత, టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సునీల్ కుమార్, శ్రీహరి, రేఖ, వంకీపురం పవన్, మణికంఠ, జల్లా శివ ప్రసాద్, ధరణి కుమార్, అశోక్ కుమార్, విశ్వనాథం, గోపీకుమార్‌రెడ్డి, రవి కుమార్, తేజేశ్వర్‌రెడ్డి, ఈశ్వర్ నాయక్, సింగారబాబు, మస్తాన్ రావు, నాగరాజు పాల్గొన్నారు.

మండుటెండలో పండుటాకుల అగచాట్లు

అసలే ఎండాకాలం. భానుడు భగభగమంటున్నాడు. ఉదయం 10 గంటలకే ఇంటి నుంచి బయటికి రాలేని పరిస్థితి. మధ్యాహ్నం ఎండలు మండిపోతున్నాయి. ఎండ తీవ్రత 40 డిగ్రీల సెల్సియస్ దాటుతోంది. ఇంటికే వచ్చి పింఛను అందజేస్తున్న వలంటీర్లను చంద్రబాబునాయుడు ఈసీ ద్వారా అడ్డుకోవడం వృద్ధులు, వికలాంగులు ఎండలు, వ్యయప్రయాసలకు ఇబ్బందులు పడుతూ సచివాలయాలకు రావాల్సి వచ్చింది. ఎండలకు తమకు ఈ తిప్పలు ఎందుకురా దేవుడా అంటూ.. దీనికి కారణమైన చంద్రబాబు నాయుడుకు శాపనార్థాలు పెడుతున్నారు. తమ పాలిట శనిలా దాపురించాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

– చంద్రగిరి

- సచివాలయాల వద్ద తప్పని పడిగాపులు
- మధ్యాహ్నం నుంచి పింఛను పంపిణీ చేసిన సిబ్బంది
- నడవలేని వారి అవస్థలు వర్ణణాతీతం
- చంద్రబాబు తీరుపై మండి పడుతున్న అవ్వాతాతలు



చంద్రగిరి సచివాలయంలో పింఛను కోసం పడిగాపులు కాస్తున్న వృద్ధులు

రాష్ట్ర వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఈ క్రమంలో వలంటీర్ల ద్వారా పింఛన్లు ఇవ్వరాదని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, తన కోవర్టులతో కలిసి కోర్టులో కేసులు వేయించారు. ఇంటింటికీ పింఛను పంపిణీని నిలిపివేయాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈసీ వలంటీర్ల ద్వారా పింఛను పంపిణీని నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సచివాలయాల్లో బుధవారం నుంచి 6వ తేదీ వరకు ఉదయం నుంచి రాత్రి 7 గంటల వరకు పింఛన్లు ఇవ్వాలని ఆదేశించింది. వృద్ధులు, వికలాంగులు బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పింఛను కోసం కార్యాలయాల వద్ద పడిగాపులు కాశారు. చంద్రబాబు నాయుడు మా లాంటి వృద్ధులను క్షోభ పెట్టడం తగదని, తప్పకుండా కర్మ సిద్ధాంతాన్ని ఆయన అనుభవించక తప్పదని శాపనార్థాలు పెట్టారు. జగన్‌బాబు సీఎం అయిన తర్వాత లక్షణంగా ఇంటికి వద్దకే వచ్చి పింఛను ఇస్తున్నారని, చంద్రబాబు నాయుడు మా ఊరిలో పుట్టి మాకు శనిలా దాపురించాడని మండిపడ్డారు. చంద్రబాబుకు ఓటేస్తే తిరిగి మాకు ఇదే గతి పడుతుందని చెప్పకనే చెప్పాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

నడవలేని స్థితిలో పింఛను కోసం..



ఈమె పేరు సులోచన. భారతి నగర్‌లో ఉంటున్నారు. బుధవారం పింఛను ఇస్తారని తెలిసి ఉదయం జమండ్ల వీధిలోని సచివాలయానికి చేరుకుంది. రెండు గంటలకు పైగా నిరీక్షించినా పింఛను ఇవ్వలేదు. సాయంత్రం మూడు గంటల సమయంలో పింఛను ఇస్తారని సిబ్బంది తెలపడంతో నిరాశగా వెనుదిరిగారు. నడవలేని స్థితిలో ఉన్నానని, ఇంటికే వచ్చి పింఛను ఇచ్చే పిల్లోల్లను ఆపేసి, మమ్మల్ని ఎందుకు హింస పెట్టడం అంటూ ఆవేదన వ్యక్తం చేసింది. చంద్రబాబు చేసిన తప్పుకు తప్పకుండా ఫలితం అనుభవిస్తాడంటూ మండిపడింది.

చంద్రబాబు ఈ పాపాన్ని అనుభవిస్తాడు..



ఏమి పాపాం చేశామని మాకు ఇంతటి శిక్షను వేశారు. ఒకటో తేదీన తెల్లవారేసరికి వలంటీరు వచ్చి అవ్వా పింఛను తీసుకో అనేటోడు. ఇప్పుడేందయ్యా ఈ వయస్సులో మాకీ ఖర్మ. చంద్రబాబు నాయుడు కూడా ముసలోడే కదా. ఆయనకు తెలియదా మా కష్టాలు. మమ్మల్ని ఇంతలా వేధించుకుతినాలా. ఈ పాపం ఊరికే పోదు నాయనా. ఇంకా రెండు నెలలు ఈ బాధలు పడాలంట కదా. ఎన్నికల కోసమని పింఛనుదారులను ఇక్కట్లు పెట్టిన చంద్రబాబు నాయుడుకు తగిన బుద్ధి చెప్తాం.

– నీలావతి, ఆకుతోట వీధి, చంద్రగిరి

ఆటోకు రూ.200 తీసుకుంటున్నారు



నాకు పక్షవాతం వచ్చి కాలు, చెయ్యి పనిచేయడం లేదు. నా భర్త కూలీ పనులు చేసుకుని కుటుంబాన్ని పోషిస్తున్నారు. సీఎం జగన్ పుణ్యమా అని ఇంటి వద్దకే వచ్చి పింఛను ఇచ్చేవారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు వల్ల సచివాలయానికి వచ్చి పింఛను తీసుకోవాల్సి వస్తోంది. ఆటో ఛార్జీలే రూ.200 తీసుకుంటున్నారు. ఇదెక్కడి న్యాయం. నాలుగున్నరేళ్ల వలంటీర్లు చేసిన సేవల్లో తప్పులేదు కానీ, ఇప్పుడు వీళ్లకు తప్పు కనిపించిందా. మా లాంటి అంగవైకల్యం ఉన్న వాళ్లను ఇలా శిక్షించడం తగదు.

– పప్పీ, సినిమా హాలు వీధి, చంద్రగిరి

ఇంటికి తెచ్చి ఇచ్చే పింఛనును ఎందుకు ఆపారయ్యా



నాకు కంటిచూపు లేదు. ఎవరైనా సహాయం చేస్తే తప్ప బయటకు రాలేను. ఒకటో తేదీన వలంటీర్ ఇంటికి వచ్చి పింఛను ఇచ్చేవాడు. ఇప్పుడేంటో రెండురోజులుగా పింఛను ఇవ్వలేదు. ఎవర్ని అడిగినా ఏదేదో చెబుతున్నారు. సచివాలయం కాడ ఇస్తారంటే వేరేవాళ్లను తోడుబెట్టుకుని వచ్చాను. ఇంటికాడికి తెచ్చి ఇస్తున్న పింఛనును ఆపేయడం ఎంతవరకు న్యాయం. చంద్రబాబునాయుడు చెప్పడం వల్ల మా పింఛనును ఇంటికి ఇవ్వకుండా మమ్మల్ని బాధపెడుతున్నారు.

– లక్ష్మమ్మ, నెన్నూరు, రామచంద్రాపురం

ముసలోళ్లను కష్టపెట్టడం ఏందయ్యా



నాకు 80 సంవత్సరాలు. నేను పూర్తిగా నడవలేను. ఏ పని చేసుకోవాలన్నా ఇంట్లో వాళ్లపైనే ఆధారపడి ఉన్నాను. ఆ వచ్చే పింఛనును వలంటీర్ తెల్లవారుజామునే ఇంటికి వచ్చి వేలి ముద్ర వేయించుకుని ఇచ్చేవాడు. దానితో నా అవసరాలు తీర్చుకునేదాన్ని. ఇప్పుడు చంద్రబాబునాయుడు రాజకీయాలు చేసి ఇంటికి తెచ్చిచ్చే పింఛను ఎందుకు ఆపారు. మా ముసలివాళ్లను కష్టపెడితే వాళ్లకు ఏమి వస్తుందయ్యా. మా ఉసురు వాళ్లకు తగలకుండా పోదు.

– గంగులమ్మ, నెన్నూరు హరిజనవాడ

కల్యాణ వెంకన్న పుష్పయాగానికి అంకురార్పణ

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం పుష్పయాగాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేపట్టారు. సాయంత్రం 6 గంటల నుంచి పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణ చేశారు. గురువారం ఉదయం 10 గంటల నుంచి 11 వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి, సంపంగి, రోజా, కలువలు వంటి పలు రకాలు పుష్పాలతో అభిషేకం చేస్తారు. శ్రీవారి పుష్పయాగాన్ని పురస్కరించుకుని గురువారం తిరుప్పావడ, నిత్య కల్యాణోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, సూపరింటెండెంట్లు చెంగల్‌రాయులు, వెంకటస్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళావర్సిటీలో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్

తిరుపతి సిటీ: రాష్ట్ర ఉన్నత విద్యామండలి, పద్మావతి మహిళా వర్సిటీ, యోగివేమన వర్సిటీ సంయుక్తంగా బుధవారం మహిళా వర్సిటీ వేదికగా ట్రాన్స్‌ఫార్మింగ్ కన్వెన్షనల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్ ఇన్‌టూ మార్కెట్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్స్ అనే అంశంపై స్టేట్ లెవెల్ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మహిళా వర్సిటీ వీసీ భారతి మాట్లాడుతూ నూతన విద్యావిధానం-2020 ప్రకారం ఉన్నత విద్యా మండలి మార్గదర్శకాల మేరకు పీజీ విద్యార్థులు ఉపాధి పొందడమే లక్ష్యంగా నైపుణ్య ఆధారిత సిలబస్ రూపొందించాలని సూచించారు. నూతన సిలబస్ స్టూడెంట్, టెక్నాలజీ, స్కిల్ ఓరియంటెడ్‌గా ఉండేలా జాగ్రతలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని వర్సిటీల్లో పనిచేస్తున్న నిష్ణాతుల సలహాలతో సుమారు 15 సబ్జెక్ట్‌లలో సిలబస్ మార్పు చేయాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో వర్సిటీ రిజిస్ట్రార్ రజని, యోగి వేమన వర్సిటీ డీన్ జి.దాము, కన్వీనర్ టీజీ ఆముదవల్లి, విక్రమ సింహపురి వర్సిటీ రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి, ప్రొఫెసర్లు మమత, అరుణ పాల్గొన్నారు.